# ఏమండీ.... శివరాత్రేనా

## డి. సిద్ధయ్య



అప్పటివరకు కాలుకాలిన పిల్లిలా అటూ ఇటూ ప్లాట్‌ఫాం అంతా అసహనంగా తిరుగుతూ ఎప్పుడూ సరైన టైంకి నడవని ఇండియన్ రైళ్ళను అధికారులను మనసులో తిట్టుకుంటూ తిరుగుతున్నాను నేను. ఆలస్యమయ్యే ప్రతిక్షణం నాలో టెన్షన్‌ని పెంచుతోంది. ఎందుకంటే మొన్నీమధ్య హౌరా ఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి గురైనట్లుగానే నేను ఎదురుచూస్తున్న ట్రైన్ కూడా.... ఆ ఊహే భయం కల్గిస్తోంది నాకు.

ఈ టెన్షన్ మధ్యలో వినిపించింది ఎనౌన్స్‌మెంట్, దాంతోపాటే రైలు కూత. ఎలర్టయ్యాను నేను. సంధ్య వస్తుందనగానే మనసులో స్వర్గద్వారాలు తెరచుకున్నట్టు శరీరం తియ్యని స్పందనలతో దూదిపింజలా తేలిపోయింది. ఆత్రంగా భోగీల వెంట నడుస్తూ చూడ సాగేను. మూడో భోగీ నుండి సంధ్య దిగింది. ఆమెని చూడగానే మనసు ఏదోలా అయిపోయింది. కాస్త వళ్ళు చేసినట్లుంది. భుజం మీద బుజ్జిగాడు నిద్రపోతున్నాడు కాబోలు వాడి బుజ్జి చేతులు సంధ్య మెడ చుట్టూ లతలా అల్లుకున్నాయి. ఆ వెనకే అక్కయ్య దిగుతుందనుకున్నా కాని, చచ్చాన్రో దేవుడా ఆ శాల్తీ బామ్మ.

గబగబా నాలుగడుగులు ముందుకేసి సంధ్యను కళ్ళతోనే పలకరిస్తూ సూట్‌కేసు తీసుకున్నాను. బదులుగా ముసి ముసిగా నవ్వింది. "నమస్తే బామ్మా! కులాసాయేనా" రాని నవ్వును మొహానికి పులుముకొని పలకరించాను. "ఆ.. ఆ... నువ్వు బాగున్నావా నాయనా రఘురాం?" అంది. ఇప్పటివరకూ బాగానే ఉన్నా బామ్మా. ఇంకేం బాగు నా పిండాకూడు'' మనసులోనే అనుకున్నా. ముగ్గురం ఆటోలో ఇల్లు చేరుకున్నాం.

దాదాపు తొమ్మిది నెలల తర్వాత కలుసుకోబోతున్నాం. సాయంత్రం బజారుకెళ్ళి ఇంటికి కావలసిన సరుకులు వాటితోపాటు మల్లెపూలు కూడ తెచ్చాను. రాత్రి తొమ్మిది గంటలకు భోజనాలు ముగిశాయి. సంధ్య రాకకై రూమ్‌లో పడుకుని ఎదురు చూడసాగాను. కిచెన్ ఎంతసేపు సర్దుతుంది? చ! చ! ఈ ఆడవాళ్ళకి సరసమే తెలియదు. పనైపోగానే బెడ్‌రూంలోకి దూరి ఇన్నాళ్ళ విరహాన్ని కరిగించి వెయ్యాలనే ఇంగితం లేదు. సంధ్య ఎంతకూ రాకపోయేసరికి నాకు పచ్చెక్కి పోయింది. చాలా మెల్లగా మంచం దిగి హాల్లోకొచ్చి అక్కడి దృశ్యం చూసి షాకైపోయాను.

"ఆర్నీ అక్కడ నీకోసం నేను ఎదురు చూస్తూవుంటే.... నీవిక్కడ హాయిగా

నిద్రపోతున్నావా?". సంధ్యని చూస్తుంటే శరీరమంతా అదోలా అయిపోతోంది. ఎలాగైనా సంధ్యని లేపాలి. మెల్లగా మంచం సమీపించాను. కొన్ని క్షణాలు సంధ్యని తనివితీర చూసి ప్రక్కకు చూపు మరల్చాను. ప్రక్కన కడప బాంబు పడ్డట్లు ఖణేల్ మని దగ్గింది బామ్మ. ఈ ముసలి పీనుగ ఇంకా నిద్రపోలేదు కాబోలు...

"ఏం నాయనా! ఇలా వచ్చావు, ఇంకా నిద్రపోలేదా?" అంది బామ్మ. "ఆ... ఆ... అబ్బే ఏం లేదు దాహం వేస్తేను" తత్తరపాటుగా అన్నాను. "ఇంతలో సంధ్య అందాలు..."

"అందాలా..., అందాలేమిటి నాయనా?" "అదే బామ్మా! బుజ్జిగాడు సంధ్యమాదిరిగా అందంగా ఉన్నాడా? లేక నా పోలికా? అని చూస్తున్నా" అంటూ వంట రూం వైపు నడిచాను.

మరుసటిరోజు నిద్ర లేచి పెరటివైపు వెళ్తున్న నాకు కాఫీ కలుపుతూ ఒంటరిగా కిచెన్‌లో అటు వైపు తిరిగి నిల్చున్న సంధ్య కనపడింది. బామ్మ స్నానానికి వెళ్ళింది. మెల్లగా వెనక చేరాను. తమకంగా నడుము చుట్టేశాను. "అబ్బా..... వదలండీ! ఉదయాన్నే ఏంటీ అల్లరి?" ముద్దుగా విసుక్కుంది. "రాత్రి బామ్మ అంటావు ప్రొద్దునే... ఇంత ఉదయాన్నే అని అంటావు పగలంతా నాకు ఆఫీసు, మరి నా...." అంటూ సంధ్యని తనవైపుకు త్రిప్పుకుని గట్టిగా హత్తుకున్నాను. "అబ్బా వదలండీ! ఏంటీ సరసం? బామ్మ చూస్తే బాగోదు" అంటూనే తనని అల్లుకుంది మల్లెతీగలా.

"అమ్మాయ్.... సంధ్యా! బుజ్జిగాడు ఏడుస్తున్నాడు చూడవే ఏంచేస్తున్నావ్ వంటింట్లో?" సైరన్‌లా కూత పెట్టింది. ఉలిక్కిపడింది సంధ్య.



నన్ను కాస్త దూరంగా నెట్టి "అంతా మీవల్లే" అన్నట్టు చిరుకోపంగా చూసింది నా వైపు చ! మూడంతా పాడు చేసింది. నా చేతిలో గనక రైఫిల్ ఉంటే పోలీసులు నక్సలైట్లను ఎన్‌కౌంటర్ చేసినట్లు బామ్మను పేల్చేసేవాడిని. బోడిపెత్తనం అంటే ఇదే కాబోలు. హు... నా వద్ద రైఫిల్ లేదు. ఇప్పుడా ముసలి నక్కను చంపటం జరిగే పని కాదు. అనుకొని ఉక్రోశంగా కాఫీ కప్పును నోటికందించాను. అంతే పెదాలు చుర్రుమన్నాయి. బామ్మ లోపలికి ఎంట్రీ ఇచ్చింది. నాకెక్కడ దాపురించావే ముసలీ! శనిలాగా అనుకుంటూ ముఖంలో ఎలాంటి ఫీలింగ్స్ కనిపించకుండా కాఫీ సిప్ చేయసాగాను. వచ్చిరాగానే "పిల్లాడు గుక్కపట్టి ఏడుస్తుంటే వినబడలేదటే ఏం చేస్తున్నావ్" "ఏం లేదు. బామ్మ వంటింట్లో ఆయన.... అదే ఆయనకు కాఫీ కలిపి తెచ్చేలోగా" నసిగింది.

"ఊ... సర్లే ఏడ్చావ్‌గాని పట్టు. తీసుకో నీ కొడుకును. వాడు తడిచేశాడు" అంటూ మళ్లా బాత్‌రూం వైపు నడిచింది. సంధ్య బుజ్జిగాడిని తీసుకుంది. వాడు తన ఆకలి తీర్చుకుంటున్నాడు. మరి నా ఆకలి తీరేదెలా? ఎలాంటి మార్పు లేకుండా పదిహేనురోజులు గడిచాయి.

ఒకరోజు నా గదిలో కూర్చుని పేపర్ చదువుకుంటున్న నాకు బామ్మ మాటలు వినిపించాయి. "నీ మొగుడి వరసేం నచ్చలేదే సంధ్యా!" ఉలిక్కిపడ్డాన్నేను అమ్మ. బామ్మ నీకేం అన్యాయం చేశానే ముసలీ! పైగా నాకే అడ్డుగోడలా నిల్చి మళ్లా నాపైనే అభాండం వేస్తావా?. "ఏం చేశారు బామ్మా?" అడిగింది సంధ్య.

"ఆ మాటకొస్తే నీ వరసా నచ్చలేదే!" ఇద్దరూ తోడుదొంగలయ్యారు నువ్వా పచ్చి బాలింతవి"

ఆ.... తొమ్మిది నెలలు దాటినా పచ్చిబాలింత అంటావేందే ముసలికోతి. ఒళ్ళు మండింది నాకు.

పిల్లాడికి ఏడాదయినా దాటకుండా ఎంటా దూకుడు - మా కాలాల్లో ఇలాంటి వెధవేషాలు ఉండేవి కాదు. రెండేళ్ళయినా మొగుడి మొహం చూసే వాళ్ళం కాదు. వారు ఆ ఛాయలకే వచ్చేవారు కాదు. కాలం బొత్తిగా మారిపోయింది. మాయదారి కాలం. ఏదో పెద్దదిక్కై మంచి చెడు చూసుకుందామని వచ్చాను" ఇంకా ఏదో చెప్తునే ఉంది. నీ చాదస్తంతోనే ఓ కొడుకుని కని, మొగుణ్ణి బైరాగుల్లో కలిపేశావు. ఆయన ఇంతవరకు తిరిగిరాలేదు. ఇప్పుడు నన్ను కూడా....ఈ లెక్కన ఏడాది వరకూ ఈ ముసల్ది వెళ్ళేటట్లులేదు. జుట్టు పీక్కున్నాను.

ఆఫీసునుండి ఇంటికొస్తూ దారిలో భక్తప్రహ్లాద సినిమా పోస్టర్ కనిపించింది. అది మాకు మరీ దగ్గర్లో ఉన్న థియేటర్‌లోనే హుషారుగా గంతులేసుకుంటూ వచ్చాను, వచ్చి సంధ్యతో చెప్పాను. కన్నుగీటుతూ, "బామ్మా! మీరు, పక్కింటి బామ్మగారు భక్త ప్రహ్లాద సినిమాకెళ్లిరండి" అన్నాను. మొదట ఒప్పుకున్నా అంతలోనే నా అంతరంగాన్ని చదివినట్లుంది ముసల్ది. "ఒకటే తలపోటు నాయనా! ఎక్కడ వెళ్ళేది. నువ్వెళ్ళిరా పుణ్యాము కూడా ఉంటుంది" అంది. ఔరా! బామ్మ! నాకే సలహా ఇస్తావటే కసిగా



## టేస్టే మారాలి!

"మన ప్రేక్షకుల టేస్ట్ మారాలి. వెరైటీ కథలు కావాలి అని ఒకప్రక్క అంటూనే మరోప్రక్క ఫార్ములా కథలకి పెద్దపీట వేస్తున్నారు. పాత్రని డిఫరెంట్‌గా చేస్తే రిసీవ్ చేసుకోలేరు. మరేంచేయాలి అన్నిటికీ గ్లామరుతో ముడిపెడతారెందుకు? 'టేస్ట్' అంటే ఆడదాన్ని అర్ధనగ్నంగా చూడ్డమా?" అంటోంది మహిమా చౌదరి. (పోనీ నగ్నంగా కనిపిస్తే మనకు మాత్రం అభ్యంతరం ఏవుంటుంది?)

## భానుప్రియం!

చెంపకు చేరెడేసి కళ్ళతో కనిపించే భానుప్రియకు ఓ విధంగా అన్యాయమే జరిగింది అనిపించింది. ఇంకా చాలా మంచి కేరక్టర్స్ ఇచ్చి ప్రోత్సహించవచ్చు. నటిగా, నర్తకిగా ఇంకా ఉపయోగించుకోవలసిన అవసరం ఎంతైనా వుంది.

అయితే ఏమో... ఎందుకో సీరియల్స్‌కే పరిమితం అయిపోయింది భానుప్రియ.

(భానుప్రియ బాలీవుడ్‌లో పుట్టుంటే బావుండేది.)

## ఫుల్‌స్టాప్!



"నేనింతవరకూ ఆడుతూ పాడుతూ కేర్‌ఫ్రీ కేరక్టర్స్ చేశాను. అయితే ఇకముందు అటువంటి చిత్రాలకు ఫుల్‌స్టాప్ పెట్టాలనుకున్నాను. యాక్షన్ ఓరియంటెడ్ పాత్రలు మాత్రం చేయాలనుకుంటున్నాను. నా అభిమానులు ఆదరిస్తారని నమ్ముతున్నాను" అంటున్నాడు గోవిందా! (చేయండి. మాకేం నష్టం ప్రొడ్యూసర్లు ఆలోచించుకోవాలి.)

తిట్టుకున్నాను. సంధ్య కళ్ళు నన్ను చూసి టీజింగ్‌గా నవ్వుతున్నాయి. ఆక్రోశంతో బామ్మను తిట్టుకుంటూ గదిలోకి వెళ్ళిపోయాను. ఏ మార్పులేకుండా మరో పదిరోజులు గడిచాయి.

నాలో ఓవైపు కోరిక మరోవైపు నిరాశా నిస్పృహలు రెట్టింపయ్యాయి. బుర్ర హీటెక్కి మెరుపులాంటి ఆలోచన వచ్చింది. ఆరోజు సాయంత్రం ఆఫీసునుండి వస్తూనే "సంధ్యా... సంధ్యా... బాబుకి పోలియో డ్రాప్స్ వెయ్యాలి. త్వరగా బయల్దేరు. హాస్పిటల్‌కి వెళ్దాం" అన్నాను హడావిడి చేస్తూ.... బామ్మకు మందుల వాసన సరిపోదు కావున ఖచ్చితంగా ఇంట్లోనే పడివుంటుంది. ఇలోగా మేము అలా అలా ఖుషి చేసుకుని వస్తాము అనుకుని మనసులో మహా ఆనందపడిపోయాను.

"నిజమేనే సంధ్యా, నేనా సంగతి మర్చిపోయాను అబ్బాయి చెప్పినట్లు త్వరగా తయారవ్వు ఇద్దరం వెళ్దాం!" అంది అక్కడే ఉన్న బామ్మ. ఆ.... అదేంటి ఈ ముసల్ది వెళ్దాం అంటుందా? వెళ్ళు అంటోందా? అనుమానం నివృత్తికై మెల్లగా "ఏం బామ్మా! నీకు మందుల వాసన సరిపడదు కదా! అందుకే నేను సంధ్యా వెళ్తాం" అన్నాను.

"వాసన ఏం ఉంది లేరా నాయనా! కాసేపు ముక్కు మూసుకుంటే అదే పోతుంది. వాడితో అది ఎలా అవస్థపడుతుంది" ప్రేమ ఒలకబోస్తూ చావు కబురు చల్లగా చెప్పింది. హమ్మో.... హమ్మో... నీవు సామాన్యురాలివి కావే ముసలీ. నా మనసులో దూరి నా ప్లానులన్నీ తెలుసుకుని అడుగడుగునా అడ్డు తగుల్తున్నావే ఇక నావల్లకాదు.

పెళ్లాం ఎదురుగా ఉండీ నాలాంటి బుద్ధిమంతుడు ఎంతకాలం ఈ విరహాన్ని ఓర్చగలడు. అప్సరసలాంటి భార్య ఇంట్లో తిరుగుతూ ఉంటే, అందాలు ఆహ్వానిస్తూ ఉంటే, ఆల్చిప్పల్లాంటి కళ్ళు, వలపు బాణాలు విసురుతూ ఉంటే, ఏ మగాడైనా తట్టుకోగలడా? విశ్వామిత్రుడంతటివాడికే సాధ్యం కాలేదు. ఇక నేనెంత బోడి. కాని బామ్మ సైంధవుడిలా అడ్డు తగుల్తోంది. అందుకే బామ్మను ఎలాగైనా ఊరికి పంపించెయ్యాలి. హే భగవాన్ నీవే నాకు దిక్కూ.

తెల్లవారి తొమ్మిది గంటలయింది. హాల్లో బావ మాటలు వినిపిస్తున్నాయి. లేచి వచ్చాను. "ఏం బావా బాగున్నావా? ఎంతసేపయింది వచ్చి" అడిగాను. "నిన్నరాత్రి ప్రొద్దు పోయాక బయల్దేరాను. ఉదయం ఆరుగంటలకు ఇక్కడికి చేరుకున్నా" చెప్పాడు బావ. "ఉదయమే రాలేకపోయారా? రాత్రిళ్ళు రావటం దేనికి?" అన్నాను. "ఆ... ఏంలేదు... బామ్మను ఈరోజు పిల్చుకు వెళ్దామని అలా రావలసి వచ్చింది."

హే భగవాన్ నా మొర ఆలకించావా? అనుకున్నాను మనసులో. "అయ్యో అంత తొందరెందుకు బావా? రెండ్రోజులాగి వెళ్ళండి" అన్నాను. ఎదురుగా నిల్చున్న సంధ్య పచ్చజెండా ఊపుతున్నట్టు ముసిముసిగా నవ్వుతోంది. "లేదు రఘురాం! ఖచ్చితంగా వెళ్ళాలి" అన్నాడు బావ. ఓకె బావా, మీ ఇష్టం. అయితే నేను ఆఫీసుకు వెళ్ళి వస్తాను" అని చెప్పి ఆనందంగా బాత్‌రూంలో దూరాను. టిఫిన్ చేసి ఆఫీసుకు బయల్దేరాను.

సాయంకాలం ఆరుగంటలకు ఆఫీసునుండి వచ్చాను. ఏడుగంటలకు వైజాగ్ ట్రైన్ ఉండటంతో బావ, బామ్మ రెడీ అయివున్నారు. ఇద్దరినీ ట్రైన్ ఎక్కించి, వీడ్కోలు చెప్పి, స్టేషన్ బయటికి వచ్చాను. ప్రక్కనే మల్లెపూల గుబాలింపు గుప్పున తగిలింది. మూడు మూరల పూలు కొని ఇంటికి బయల్దేరాను అందుకోబోతున్న అందాలను తలచుకుంటూ. సంధ్య బాబును త్వరగా నిద్రపుచ్చి బెడ్‌రూంలోకి వచ్చింది. మల్లెల వాసన మత్తెక్కిస్తుంటే సంధ్యను అల్లుకుపోయాను. "ఈ రాత్రి మనకిక శివరాత్రి" చెవిలో మెల్లగా అన్నాను. సిగ్గుల మొగ్గై మరింత చేరువయింది సంధ్య. అంతలో కాలింగ్ బెల్ మోగిన శబ్దం... మాది కాదని అనుకున్నాం. మళ్లా శబ్దం వినిపించింది. అసహనంగా వెళ్ళి డోర్ తీశాను. ఎదురుగా ముసలికోతి. షాక్ తిన్నాను. పీక పిసికి చంపేయాలనిపించింది.

"ఏం బామ్మ.... వెళ్ళలేదా? బావ ఎక్కడ?" అడిగాను.

"వెళ్ళలేదురా నాయనా! ఆ ట్రైనేదో కొద్దిగా ముందుకెళ్ళగానే ఆగిపోయింది. అటునుంచటే బస్టాండుకు వెళ్ళాము. బస్సు రాత్రి పన్నెండుగంటలకట. ఎందుకులే ఉదయం బయల్దేరుదామని వచ్చేశాం. మీ బావ ఎవరో వాడి స్నేహితుడ్ని కలవటానికి వెళ్ళాడు. వాడు రేపు ఉదయమే వస్తాడట" అంటూ ఆవులిస్తూ లోనికి వెళ్ళింది. "ఏమండీ ఈ రాత్రి మనకిక శివరాత్రేనా?" కళ్ళెగరేస్తూ అడిగింది సంధ్య. ఈ ముసల్ది మనల్ని విడిచి వెళ్ళేవరకూ, నిజంగా శివరాత్రి వచ్చినా మనకు మాత్రం అది శివరాత్రి కాదు అని తిట్టుకుంటూ నా రూంలోకి వెళ్ళి పడుకున్నాను. ❋

## మళ్ళీ వెంకటేశ్వరస్వామిగా!

"మనం విధిచేతిలో కీలుబొమ్మలం అది ఆడించినట్టల్లా ఆడ్డమే మనపని. బహుశా నా అంత చిన్నవయసులో నేను చూసిన అనుభవాలు, ఆటుపోట్లు ఎవ్వరూ చవిచూసి వుండరేమో? అన్నమయ్య చిత్రంలో నటించిన తర్వాత వెంకటేశ్వరస్వామి మీద నమ్మకం కలిగింది. ఆయన కరుణ నామీద పరిపూర్ణంగా వుంది. అందుకే త్వరలో ఒక సీరియల్‌లో కూడా మళ్ళీ వెంకటేశ్వరస్వామిగా కనిపించబోతున్నాను" అంటున్నాడు సుమన్.

